GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

బుధవారం 23 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# తుది దశకు లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ

## జిల్లాలో 180మంది అభ్యర్థులు ఐదు బ్యాచ్‌లుగా విభజన

## మాన్యువల్‌తోపాటు డీజీపీఎస్ యంత్రంపై పూర్తి అవగాహన

## ఈ నెల 27నుంచి మూడు రోజులు పరీక్షలు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** భూ సమస్యలకు శాశ్వత పరిష్కా రం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోం ది. ధరణి చట్టంతో రైతులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోగా, దాని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని ప్రవేశపెట్టింది. ఈ చట్టాన్ని ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తోంది. భూ సమస్య పరిష్కారానికి ప్రధాన కారణం సరిహద్దు వివాదాలు, పక్కాగా సర్వే చేయకపోవడమేనని తేలింది. అయితే సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉం డా, ఈ సమస్యను అధిగమించేందుకు ప్రైవేట్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా వారికి ఇస్తున్న శిక్షణ తుది దశకు చేరింది. భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో భూసమస్యల పరిష్కారానికి ప్రైవేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్లను వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లను ప్రతీ మండలానికి నియమించనుంది. జిల్లాలో మొత్తం 17మండలాలు, 301 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. అయితే పాలిటెక్నిక్, ఐటీఐ, సివిల్, బీటెక్ అభ్యసించిన వారికి ప్రైవేట్ సర్వేయర్లుగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించి ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. జిల్లాల వారీగా అర్హులను గుర్తించి 50రోజుల పాటు శిక్షణ ఇస్తోంది. విశ్రాంత సర్వేయర్లు, ప్రస్తుత మండల సర్వేయర్లు వారికి శిక్షణ ఇస్తున్నారు. ప్రతీవారం రోజులకోసారి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. శిక్షణలో భాగంగా థియరీ,

మిగతా 2లో

**ఐదు బ్యాచ్‌లుగా విభజన**

లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ లో భాగంగా అభ్యర్థులను ఐదుబ్యాచ్‌లుగా విభజించారు. వీరితో ఈనెల 27వ తేదీ వర కు మాన్యువల్‌గా, డిఫరెన్స్ గ్లోబల్ పొజిషన్ సిస్టం (డీజీపీఎస్) యంత్రం ద్వారా సర్వే చేయిస్తారు. సర్వే చేసే సందర్భంలో ఒరిజినల్ రికార్డులను ఎలా చూడాలన్నది వివరిస్తా రు. గ్రామ మ్యాపులతో పాటు సర్వే రికార్డుల ఆధారంగా భూ కొలతలు ఎలా చేయాలన్నది నేర్పిస్తారు.

# నేడు రేషన్ కార్డుల పంపిణి – తహాసీల్దార్ జక్కర్తి.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** బీతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇస్తున్న రేషన్ కార్డులను, నేడు లబ్ధిదారులకు పంపిణి చెయ్యనున్నామని మర్రిగూడ తహాసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల అనుసారం, మండల పరిధిలోని గుమ్మకొండ కొండల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డులను అందజెయ్యనున్నామన్నారు. లబ్ధిదారులు అందరూ ప్రభుత్వం అందించే లబ్ధిని పొందాలని కోరారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దు

## రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవ ద్దు అని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలు, జవాన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన రహదారి పారిశుధ్య నిర్వహణలో బాధ్యతతో వ్యవహ రించాలన్నారు. రోడ్లను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. ఏఎంవోహెచ్ పాల్గొన్నారు.



# తుదిదశకు లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్స్ నిర్వహించిన అభ్యర్థులకు మూడు రోజులు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి లైసెన్స్ జారీ చేయనున్నారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 180 మంది శిక్షణ పొందుతున్నారు. వీరిలో ప్రభుత్వం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో నేర్చుకున్నదెంత? లైసెన్స్‌డ్ సర్వేయర్ల ఎంపిక లెక్క ఎంత అనేది ఈ నెలాఖరులో నిర్వహించే పరీక్షలతో తేలనుంది.లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ ఈ నెల 26వ తేదీ నాటికి ముగియనుంది. 50రోజుల పాటు శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులకు ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 27న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు థియరీ పరీక్ష నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్లాటింగ్, కాలిక్యులేషన్‌పై పరీక్ష నిర్వహించనున్నారు. 28, 29 తేదీల్లో క్షేత్రస్థాయికి అభ్యర్థులను తీసుకెళ్లి కొంతమేరకు భూ విస్తీర్ణం అప్పగించి, కొలత వేసి ప్లాటింగ్ చేయించనున్నారు. అనంతరం కాగితాలపై ప్లాటింగ్, కాలిక్యులేషన్ చేసే పరీక్ష నిర్వహిస్తారు. జిల్లాలో మొత్తం 180మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల పరీక్షలకు భువనగిరి మునిసిపాలిటీ పరిధిలోని వెన్నెల డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. డిపార్టుమెంట్ ఆఫీసర్‌గా వెన్నెల కళాశాల ప్రిన్సిపాల్‌ను, పరీక్షల అబ్జర్వర్‌గా ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ఉన్నతాధికారులు నియమించారు. మరోవారం రోజుల్లో శిక్షణను పకడ్బందీగా పూర్తిచేసేందుకు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అనుభవం ఉన్న వారితో పాఠాలు చెప్పిస్తున్నారు. భూభారతి చట్టం కింద రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసే ప్రక్రియను జిల్లా యంత్రాంగం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. తహసీల్దార్ కార్యాలయాల్లో నోటీసులు సిద్ధం చేస్తున్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. ప్రస్తుతం అన్ని మండలాల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జిల్లాలో 14,328 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి చేశారు. దరఖాస్తుదారులకు భూ సమస్య దేని ప్రకారం పరిష్కారమైంది? ఎందుకు పరిష్కారం కాలేదు? తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమాధానం ఇచ్చేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు

## ఉమ్మడి దేవాలయాల కమిటీ నూతన అధ్యక్షుడిగా సెంట్రింగ్ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఉమ్మడి దేవాలయ కోర్ కమిటీ సభ్యులు మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సెంట్రింగ్ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా కింగిరి శేఖర్, కోశాధికారిగా జేపీప్రకాష్‌ని కోర్ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ, సోమ శ్రీనివాస్‌గుప్తా, బెల్లంపల్లి వెంకటేష్, పోతరాజు మల్లేష్, ఎల్.క్రిష్టప్ప, లక్ష్మణ్, పటక్ మల్లేష్, తదితరులు నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ గుడి పరిసరాలతో పాటు గుడికి ఆదాయం వచ్చే విధంగా కృషి చేసి దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులందరం కలిసి సాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా తనపై ఎంతో నమ్మకంతో ఉమ్మడి దేవాలయ అధ్యక్షున్నిగా ఏకగ్రీవంగా నియమించిన కోర్ కమిటీ సభ్యులకు ఎప్పుడు రుణపడి ఉంటానని వారి మాట తూచా తప్పకుండా పాటిస్తానని దేవాలయ ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఉండదని దేవాలయానికి వచ్చే భక్తులకి ప్రశాంతకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ గుప్తా, రాజ్‌కుమార్, బి.కుమారస్వామి, అంజి, రాజ్‌కుమార్, రవి, కిషోర్, బాల్‌రాజ్, ఓంప్రకాష్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు, నూతన పి. ఆర్. సి. ని , పెండింగ్ లో ఉన్న ఐదు డి. ఏ. లు వెంటనే ప్రకటించి అమలు చేయాలని తపస్ ( తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బాలకృష్ణ మదగని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. రాజేంద్రనగర్ మండలం లో వివిధ పాఠశాలల్లో తపస్ సభ్యత అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ వివిధ పాఠశాలల్లోనీ ఉపాధ్యాయులు స్పందించి తపస్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ బాలకృష్ణ, మండల మహిళా కన్వీనర్ విజయమ్మ,కిరణ్ . వివిధ పాఠశాలల్లోనీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందా సుభిక్షండా ఉండాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి వారు సుభిక్షండా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో తొట్టెల ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బాబుల్‌రెడ్డినగర్‌లో ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా బొడ్రాయి నల్ల పోచమ్మ దేవాలయం అమ్మవారి వెండి తొట్టెల, సాయిబాబా నగర్, మధుబన్ కాలనీతో పాటు పలు అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు యువకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బుచ్చిరెడ్డి, సంతోష్ గౌడ్, రమేష్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, తలారి చిన్న, భూషణ్, శివ, అంకిత్, నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడండి.

**భద్రాద్రి కొత్తగూడెం జులై 22:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో వీధి కుక్కల సమస్య తీవ్ర రూపం దాల్చడంతో, స్థానిక ప్రజలు మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో సుమారు 4 వేల వీధి కుక్కలు సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని, వీటి నుండి రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వీధిలో 15 నుండి 30 కుక్కలు సంచరిస్తున్నాయని, ఇవి రోడ్లపైకి వచ్చే ప్రజలపై దాడి చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. సోమవారం ఒక్క రోజులోనే వీధి కుక్కలు ఆరుగురు కరిచాయని తెలిపారు. గత 30 రోజుల్లో సుమారు 170 మందిపై వీధి కుక్కలు దాడి చేసినట్లు వెల్లడించారు. ఈ సమస్యను అదుపు చేయకపోతే, 4 వేల కుక్కల సంఖ్య 40 వేలకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు, వృద్ధులు సహా అందరి భద్రత కోసం వీధి కుక్కలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో పరిమి సోమశేఖర్, విజ్జిగిరి రాజా కిరణ్, తంబళ్ల కృష్ణారావు, రాధాకృష్ణ, జానీ, బలరాజా , మీసాల గోపి, కోకిరాల రవి, ఎస్కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో బీఆర్ఎస్ నాయకుల ప్రజాభిప్రాయ సేకరణ

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా పుప్పాలగూడ మారుతినగర్ కాలనీని సందర్శించారు. మారుతినగర్ కాలనీ లేఅవుట్ ప్రకారం పార్కు కోసం 1100 గజాలు కేటాయించగా 2012లో ఈ పార్కుకి శంకుస్థాపన జరిగిందన్నారు. తదుపరి పార్కు అందుబాటులోకి రాని కారణంగా కాలనీ సంక్షేమ సంఘం, కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య పలుమార్లు అధికారుల దృష్టికి తేగా అతి కష్టం మీద 600 గజాల పార్కు కేటాయించడం జరిగిందని ప్రజలు అవాక్కైయ్యార్నా ్రరు. మారుతీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 2,3,4లో ఎలక్ట్రికల్ పోల్స్‌తో సహా అక్రమణలు గురికావడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్ నెంబర్ 2 చివరన ఒక బిల్డర్ పూర్తిగా ఆక్రమించడం జరిగిందన్నారు. తెలంగాణలోనే ప్రఖ్యాతి గాంచిన బోనాల పండుగ వాతావరణంలో కూడా మారుతీనగర్ కాలనీ మురికి కుపమై దోమలకు నిలయమైనను అధికారులు స్పందించకపోవడం ప్రత్యేకత అని స్థానికులు తెలుపుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. లేనియడల బీఆర్ఎస్ పార్టీ చట్ట పరిధిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, మహేశ్వరం బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు- యండి రహీం షరీఫ్**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పని చేయటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన గురించి పేదప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి పూర్తి స్థాయిలో ప్రచారం చేయలి అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం రైతులకు రైతు భరోసా,రుణమాఫీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ, పది లక్షలకు పెంపు ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్,రైతులకు పండించిన వారి పంటకు మద్దతు ధర.క్వింటాలుకు500 బోనస్,వ్యవసాయానికి, ఉచిత విద్యుత్, వంట గ్యాస్, సిలిండర్ కు.500 సబ్సిడీ ఇంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా పాలన అంటే ఏమిటో చేసి చూపిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురించి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలి అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రతి గ్రామంలో పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న మన ప ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు

ప్రచారం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసిలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి అన్నారు.

# పేదలకు అండగా సియా ఫౌండేషన్ లక్ష్యం

**సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ లక్ష్యమని సమాజ సేవలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల కేంద్ర నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ రసూల్ కూతురు సయ్యద్ సమీరా గత ఏడాది 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణతతో పాస్ అయింది. పై చదువులు చదివించడానికి సయ్యద్ సమీరా తల్లి వద్ద ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది.. విషయం తెలుసుకున్న ఆమనగల్లు పట్టణ ముస్లీం మైనార్టీ నాయకులు నిరుపేద విద్యార్థిని పైచదువులకు ఆర్థిక చేయూతనివ్వాలని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజీయా మక్బూల్ కు సంప్రదించగా ఆయన ఈ విషయం సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ కు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ సమీరాకు ఇంటర్ మొదటి సంవత్సరంలో రూ.30 వేల చెక్కు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయడానికి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మాజీ కౌన్సిలర్ నాజీయా నివాసంలో రూ. 50 వేల చెక్కును కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సమక్షంలో సమీరాకు అందజేశారు. ఈ సందర్భంగా సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమ అభివృద్ధితో పాటు విద్యా వైద్య సేవలే లక్ష్యంగా సియా ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా వైద్య చదువు పూర్తి చేసేంతవరకు పూర్తి చదువు ఖర్చులు సియా ఫౌండేషన్ భరిస్తుందని ఆయన తెలిపారు. సమాజంలో నిరుపేద ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్, ముస్లీం మైనార్టీ నాయకులు అయ్యూబ్ ఖాన్, ఇంతియాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఏజాస్, హఫీజ్, విద్యార్థిని తల్లి పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి-దొంతగోని అమరేందర్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 22(క్రైమ్ మిర్రర్):** నేడు జరగబోయే విద్యార్థి సంఘాల బందు పిలుపు విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడి అరికట్టలను డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునియ్యడం జరిగింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తేవాలని అనేక ఏండ్లుగా విద్యార్థి యువజన సంఘాలు పోరాటాలు చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వహిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే విద్యారంగం కునమరుగుపడి పోతుందని అన్నారు. పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల మౌలిక వసతులు కల్పించాలని నిధులు కేటాయించాలని కోరారు. బెస్ట్ అమాయింట్మెంట్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులో విద్యార్థులు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల జీతాలు ఆగడం లేదు, కానీ విద్యార్థుల స్కాలర్షిప్,ఫీజు రీమిక్స్ మాత్రం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆపుతున్నాయని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి ఈ యొక్క ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో సెక్రటేరియట్ ముట్టడికైనా అసెంబ్లి ముట్టడి కైనా వెనకాడమని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం ..



**వరద నీటిలో మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి అందోజు శంకరాచారి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల జనగామ గ్రామ పరిధిలో ఆరేగూడెం గ్రామంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మల్లేరు కుంట నిండడం వలన పట్టా భూములలోకి నీరు చేరి దాదాపు 30 ఎకరాలలో పత్తి పంట మునిగిపోయింది.మంగళవారం మండల వ్యవసాయ అధికారిని వర్షిత,విస్తరణ అధికారిని అనురాధ లతో కలిసి బిఆర్ఎస్ నాయకులు అందోజు శంకరా చారి స్థానిక రైతులతో కలిసి మునిగిన పత్తి పంటను పరిశీలించారు. భూమి దున్నకాలు,విత్తనాలు, అడుగు మందు లకు కలిపి ఎకరాకు పదివేలపైగా పెట్టుబడి పెట్టామని రైతులు వంగూరి శ్రీనివాసులు, ప్రభు, దామోదర్,వంగూరి మల్లేష్,శంకర్, నరసింహ, జోకు లింగస్వామి,వలని రమేష్ విలపించారు.అకాల వర్షంతో మునిగిన పంటకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేసి సాయం అందేలా చూస్తామని హామీనిచ్చారు. ఈ రైతు భరోసా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్ గడ్డంపెంటయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, మండల యువనాయకులు గడ్డం నరేష్,ముత్యాలు, బచ్చనబోయిన యాదయ్య,వంగూరి మల్లేష్ సుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిలో చర్చిని నిర్మాణాన్ని ఆపివేయాలి

**ఎమ్మార్వో..ఎంపీడీవో..ఎస్ఐకి బాధితులు,విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఫిర్యాదు.**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పట్టా భూమిలో చర్చి నిర్మాణాని ఆపివేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ అన్నారు. మంగళవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో తహసీల్దార్ బుచ్చయ్యకు,ఎంపీడీఓ అనురాధకు,ఎస్సై జీ.పుండ్లిక్ కి పట్టాదారు షాబాద్ సునందతో పాటు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్,మండల సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిరెడ్డిపల్లిలో గ్రామంలో అనుమతి లేకుండా అక్రమంగా పట్టా భూమిలో చర్చి నిర్మాణం చేపట్టడాన్ని వెంటనే నిలిపివేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.హైకోర్టులో స్టే ఉండగా దానిని దిక్కరించి అక్రమంగా పట్టా భూమిలో చర్చి నిర్మాణం చేపట్టడం ఏంటని ప్రశ్నించారు.చట్టపరంగా గ్రామంలో ఒక క్రిస్టియన్ కూడా లేరని చెప్పుకొచ్చారు.వెంటనే చర్చి నిర్మాణం నిలిపివేసి బాధ్యులైన వారిపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకొని పట్టాదారులకు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముస్తాబవుతున్న పి.ఆర్.జి ఫంక్షన్ హాల్



**బీబీనగర్, జులై 22(క్రైమ్ మిర్రర్):** 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు విచ్చేయుచున్న ప్రతినిధులకు, సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడానికి పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ ముస్తాబ్ అవుతున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ తెలియజేశారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను నాయకత్వం తో కలిసి నర్సింహ పరిశీలన చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు వేలాది ఎకరాల భూములను పంచడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వాలని పోరాటాలను నేటికీ కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో 80 కేంద్రాలకు పైగా లక్షలాదిమంది గుడిసెలు వేసుకొని ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ కేంద్రాల్లోని పేదలకు అమలు చేయాలని, ఉపాధికి నిధులు కేటాయించి పథకానికి రక్షణ కల్పించాలనే ఉద్యమాలు కూడా కొనసాగిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో కూలీలు, పేదలు నివసిస్తున్న వాడల అభివృద్ధి చేయాలని, విద్య, వైద్యం కూడా ప్రభుత్వ రంగంలో అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ప్రధానంగా ఉపాధి హామీ పథకం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఖరి, రాష్ట్రంలో మిగులు భూముల పంపకం, కనీస వేతనాలు జీవో అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి చర్చించి రాష్ట్రవ్యాపిత ఉద్యమాలను చేపట్టేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, రైతు సంఘం మండల నాయకులు రేస్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

- అభివృద్ధి నిర్మాణ పనులలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదు
- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** అధికారులు వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ డ్రైనేజీ లీకేజ్ అవుతున్నాయో వాటిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు వద్ద అలుగు తూము నిర్మాణం, వృథ నీరు పైప్ లైన్ మిగిలిపోయిన పనులను ఇరిగేషన్ అధికారులు, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ లక్ష్మీనారాయణ, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తలుపులమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ తలుపులమ్మ తల్లి ఆశీస్సులు కూకట్ పల్లి డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి డివిజన్ లోని అవీబీ పురం లోని శ్రీ తలుపులమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.




# భార్య వేధింపులు తాళలేకే భర్త ఆత్మహత్య

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** కట్టుకున్న భార్య వేధింపులు తాళలేక తనువు చాలించిన భర్త.. ఈ సంఘటన మంగళవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని భోజ్యా తండాకు చెందిన కరంతోతు అనిల్ వేప చెట్టుకు ఉరివేసుకొని విగత జీవిలా పడి ఉన్నాడు. సంఘటన చూసిన స్థానికులు పోలీసులకు, సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అక్కడి ప్రదేశాలను పరిశీలించి, వైద్య పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మంజుల వేధింపులు తాళలేకనే, మనస్థాపానికి గురైన అనిల్, తనువు చాలించాడని స్థానికులు చెబుతున్నారు.! మృతుడి తల్లి కమల ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

- పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో సమస్యలు తెలుసుకోవడానికి చేస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా పెట్టడం లేదని, విద్యార్థులకు త్రాగడానికి మినరల్ వాటర్ లేదని సంతోష్ అన్నారు. మండల, జిల్లా విద్యాధికారులు స్పందించి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కార్తీక్, విశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంత తప్పనిసరి - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్:** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, పట్టణంలో నూతనంగా నిర్మించబడుతున్న ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంత తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. భూగర్భజలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతి గృహ యజమాని బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూూ% నరేష్, %ూూ% వినయ్ పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



**బాలానగర్, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి భద్రత కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపెర్వైసోర్ మనోహర్ రెడ్డి, ఎస్ ఆర్ పి నర్సింగ్ రావు, ఎస్ ఎఫ్ ఏ పండు నాయక్, భోళా శంకర్, నాగనూరి మహేష్ తోపాటు నాయకులు ఎలిజాల యాదగిరి, మొహమ్మద్ బాబా, సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం కామ్రేడ్ అచ్యుతనందన్ కీ నివాళులు అర్పించిన సీపీఎం బాలానగర్ మండల కమిటీ

**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ బస్తీ లో కామ్రేడ్ అచ్యుతనందన్ కీ సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యులు ఏ. విజయ నివాళులర్పించారు. సందర్భంగా బాలనగర్ మండల కమిటీ సభ్యులు విజయ మాట్లాడుతూ దేశం లో పేద ప్రజల కోసం 17సం. లోనే ప్రజా పోరాటాలలో కీ వచ్చిన మహా మనిషి కామ్రేడ్ అచ్యుతనందన్ కేరళ రాష్ట్ర నికి ముఖ్యమంత్రి గా ఉంటూ పేద ప్రజలకు అనుకూలమైన సంస్కరణ లు తీసుకువచ్చాడు. ఏడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన మహానాయకుడు చిన్న కార్యకర్త నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ఎదిగిన నాయకులు అయన 101సం. లు జీవితంలో అతని జీవితం మొత్తం చనిపోయేవరకు ఎర్ర జెండా కోసం నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంజలీ, బస్తి ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం నియామకం

**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ ప్రకటించారు. అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా విద్య వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు (ప్రజ్ఞ రాజు), కోశాధికారిగా సుధీర్ కాలనాథభట్ల, కార్యదర్శులుగా మధుసూదన రాజు, శైలజ మిత్ర, కార్యదర్శులు ఇందుకూరి సూర్యప్రభ, ఆమంచి నాగ పరిమళ, వాసర వేణి పరుశురాం, నాంపల్లి వెంకట సాయి, యులుసాని మోహన్ కుమార్, డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, నారు (కార్టూనిస్ట్), వారణాసి రాంప్రసాద్,



సముద్రాల కిరణ్, గౌరవ సలహాదారులుగా హేమ సుందర రావు మంగళాపురపు(సీనియర్ జర్నలిస్ట్), దుర్గం రవీందర్ (జర్నలిస్ట్), పొత్తూరి శ్యామల రాజు, కమలాపురపు విఠల్ రావు తదితరులు నియమితులయ్యారు.

# ఆల్విన్ కాలనీలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** బోనాల పండుగ శుభసందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా డివిజన్ లోని అన్ని అమ్మవారి ఆలయాలలో కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగిందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు,



కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

- హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బేగం పేట్ పరిధి లో మాతాజీ నగర్ లోని నల్లపోచమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకురాలు రాధ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విశాల్ సుధాం, అరుణ్, పర్వేజ్, శివ చౌదరి, మధురి రాము, వాసు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించాలి

- నియోజకవర్గ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జులై 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని నియోజకవర్గ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉన్న ఎడల వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎక్కడైనా డ్రైనేజ్, రోడ్లు మంచినీటి సమస్య ఉన్న ఎడల నిత్యం ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి- తల్లోజు ఆచారి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని బిజెపి నేత, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ధీమా వ్యక్తంచేశారు. కల్వకుర్తి పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల కార్యశాలలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఎట్టి పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లేయమని ప్రజలు తనకు ప్రత్యక్షంగా చెబుతున్నారని ఆచారి తెలిపారు. నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆచారి సూచించారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన




కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ శ్యామ్, నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, నర్సిరెడ్డి, కిష్టారెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు, భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైటెన్షన్ వైర్ల బాధిత రైతులకు నష్ట పరిహారం పెంచాలి

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ ఎన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్)ద:** రైతుల పొలాల గుండా విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నష్టపోతున్న రైతులకు పరిహారం పెంచాలని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎం రెడ్డి) అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా 765కేవీ బీదర్ - మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. హై టెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని మంగళవారం రైతులతో కలిసి కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారికి ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల పొలాల్లో విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటు చేస్తున్నందుకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందజేయాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుందడంతో బహిరంగ మార్కెట్ ధర గజానికి 20 నుంచి 25 వేలు పలుకుతుందని అన్నారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల



ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై టెన్షన్ స్తంభాలు మరియు విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు పరిహారం బహిరంగ మార్కెట్ ధరను అనుసరించి అందించాలని లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, అన్మాస్పల్లి ఉపసర్పంచ్ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# 25 నుండి అమ్మవారి గుడిలో శ్రావణమాస మహోత్సవాలు

- కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే దంపతులు
- ఐదు శుక్రవారాలు... ప్రత్యేక కార్యక్రమాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** శ్రావణ మాసం పురస్కరించుకొని చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ మేరకు వరలక్ష్మి వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులునకిరేకల్ లోని నివాసంలో ఆవిష్కరించారు. అర్చకులు వాసుదేవ శర్మ ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా విద్యాలయంలో అడ్మిషన్లు కలవు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆరో తరగతిలో 12 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 15 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ విజయలక్ష్మి ప్రకటనలో తెలిపారు ఆసక్తి కలవారు 8790023564 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోగలరున్నారు.



# 2 వీలర్ మెకానిక్ యూనియన్ ఎన్నిక

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలో మంగళవారం టూ వీలర్ మెకానిక్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొడుగు లింగయ్య, ఉపాధ్యక్షుడిగా గంజి సతీష్, కోశాధికారిగా యల్లంల పరమేశ్. కమిటీ సభ్యులుగా టి.గోపి, షెట్టి ప్రవీణ్, యాస రామ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగయ్య మాట్లాడుతూ.. యూనియన్ నిబంధనల ప్రకారం సభ్యులందరూ కట్టుబడి ఉండాలని కోరారు.అనంతరం శ్రీలక్ష్మి ఆటో మొబైల్ షాప్ యజమాని గంజి సతీష్ యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.







# అభివృద్ధిలో నెంబర్ వన్ ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి

**క్రైమ్మిర్రర్, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్వన్గా నిలబెడతామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.40లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, యూజీడీ, అంగన్వాడీ కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా రేవంత్ సర్కార్ సంక్షేమ పథకాలను ఆపడం లేదని గుర్తు చేశారు. అలాగే తులేకలాన్ గ్రామ అభివృద్ధికి మరో రూ.కోటి 50లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశాంక్రెడ్డి, పాండు, అంజయ్య, మహేందర్, జంగయ్య, శివ, చింటురెడ్డి, శివ, సురవయ్య, రాజు, శంకర్, పాండు, తేజ, కిరణ్, విజయ్, రాంరెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వైపు సర్పంచ్ వడ్డె రాములు చూపు..?

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవాబ్ పేట్ మండలం ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నరా..? అంటే దీనికి అవుననే సాంకేతాలు ఆయన నుండి వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీలో ఆయనకు సరైన విలువ రాజకీయ భవిష్యత్తు లేదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వినికిడి.ఇదే విషయంపై కాంగ్రెస్ పెద్దలతో ఎదో ఒకటి తేల్చుకునేందుకు సిద్ధమైతున్నారని తెలుస్తుంది.బీఆర్ఎస్ పార్టీలో చేరితే ఆయనకు మద్దతుగా ఆయన అనుచరులు కూడా ఉన్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ తన సీనియార్టీని గౌరవించడం లేదని అసంతృప్తితో వడ్డే రాములు ఉన్నారు.ఆయన బిఆర్ఎస్ లో చేరితే కీలక మార్పు చోటు చేసుకునే అవకాశం ఉందనే చెప్పవచ్చు.





## నవభారత్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా పలహారం బండి ఊరేగింపు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కమలానగర్ కాలనీలో నవభారత్ యూత్ సంస్థ ఆధ్వర్యంలో మదారి రమేష్ నేతృత్వంలో పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అనిల్ యాదవ్, రాజ్ కుమార్, అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, దయానంద్, పొరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు హాజరై వేడుకలకు మరింత ఉత్సాహం చేకూర్చారు. నవభారత్ యూత్ సభ్యులు, ప్రెసిడెంట్ శ్రీనివాస్, రమేష్ స్వామి, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## వ్యాధులపట్ల అవగాహన కల్పించేందుకు డ్రైడే

**మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరజ్ అహ్మద్**

**పెబ్బేరు జూలై22 (క్రైమ్ మిర్రర్):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరజ్ అహ్మద్ సూచించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు యోగేష్, లీలమ్మ,లావణ్య,జయ శ్రీ,రాములమ్మ, జవాన్ రాజు తదితరులు పాల్గొన్నారు



# రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణలో అధికారుల నిర్లక్ష్యం

**క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండానే దరఖాస్తులను రిజెక్ట్ చేస్తున్న అధికారులు**

**వందల సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చినా కనీస ఏర్పాట్లు కరువు**

**ప్రశ్నిస్తే దాటవేత ధోరణితో సమాధానమిస్తున్న ఏఎస్ఓ పుల్లయ్య**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ అంటూ ఊదరగొడుతున్న క్రమంలో రోజురోజుకు ప్రజలు ఎంతో ఆశతో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. చాలా ఏళ్ల తరువాత రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం దరఖాస్తులను కోరడంతో ప్రజలు నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో రాజేంద్రనగర్ ఏఎస్ఓ కార్యాలయం సిబ్బంది విఫలమవుతున్నారని సమాచారం. ప్రధానంగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రతి రోజు సుమారు 500 మందికి పైగా వస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ దరఖాస్తులను అందించేందుకు వస్తున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అసలే రెక్కాడితే గాని డొక్కాడని ప్రజలు తమ కూలీ పనులు వదులుకొని దరఖాస్తులు చేసుకునేందుకు వస్తే అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో దరఖాస్తులు తీసుకునే క్రమంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. అన్ని కష్టాలు పడి దరఖాస్తులు ఇవ్వడం ఒక ఎత్తయితే ఆ దరఖాస్తులను పరిశీలించి నూతన కార్డులు పొందడంలో మరెన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని సగటు పౌరుడు ఆవేదన చెందుతున్నాడు. ఈ దరఖాస్తులను నామమాత్రంగానే తీసుకుంటున్నారా అనే సందేహాలను సైతం ప్రజలు వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

**పర్యవేక్షణ లేకుండా రిజెక్ట్...**

నూతన రేషన్ కార్డుల జారీపై తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న చొరవ రాజేంద్రనగర్ సర్కిల్ లో కనిపించడం లేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం దరఖాస్తులకు పరిమితం అవుతూ ముందుకు సాగడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సర్కిల్ పరిధిలో దరఖాస్తులను తీసుకున్నాక రిజెక్ట్ చేస్తున్నారంటూ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నూతన రేషన్ కార్డులు కావాలనుకునే వారు తమ పూర్వ రేషన్ కార్డులలో ఉన్న పేర్లను తొలగించి తిరిగి నూతనంగా దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారులు తెలుపడంతో ప్రజలు తమ పేర్లను పాత రేషన్ కార్డులలో పేరును తొలగించి నూతనంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే నూతన రేషన్ కార్డులను అధికారులు మొండి చేయి చూపుతున్నారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పాత రేషన్ కార్డులలో పేర్లను తొలగించి నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తుచేసుకున్న వారు అయోమయ స్థితిలో పడ్డారు. నూతన దరఖాస్తులను స్వీకరించి రిజెక్ట్ చేయడం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న ఏఎస్ఓ....**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రేషన్ దరఖాస్తులను స్వీకరించే క్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సద్వినియోగించుకునేందుకు ప్రజలు నిత్యం ఏఎస్ఓ కార్యాలయానికి వస్తున్నారు. అయితే స్థానికంగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. కనీస ఏర్పాట్లను చేయకపోవడం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు సుమారు 500 మంది నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు వస్తున్నప్పటికీ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిత్యం గొడవలు జరుగుతున్నాయంటూ మండిపడుతున్నారు. ఇదేమని ఏఎస్ఓ పుల్లయ్యను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు తెలుపుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేయకుండానే రిజెక్ట్ ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నిస్తే దాటవేత సమాధానాలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలకు సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్**

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు సమస్యలు ఏర్పడకుండా అధికారులు చోరవ తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ అన్నారు. మంగళవారం 5,6,7,8,9,18 వార్డులలోని పలు సమస్యలపై డీఈఈ శివసాయితో సమావేశమై చర్చించారు. పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. అలాగే జలమండలి నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించారు. స్పోర్ట్స్ పార్క్ రిజర్వాయర్ త్వరగా ఓపెన్ చేయాలని అలాగే ఆలీజాపూర్ నీటి సమస్య, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో సక్రమంగా లేని నీటి సరఫరా గురించి చర్చించారు. రేడియల్ రోడ్డు కనెక్టివిటి, మర్రి చెట్టు పొడిగింపు, అల్కాపూర్ కనెక్టివిటి రోడ్డు, పుప్పాలగూడ పైపులైన్ రోడ్డు నుంచి నార్సింగి రోడ్డు విస్తరణ పనుల గురించి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సైతం కలిసి విన్నవించామన్నారు. అలాగే పలు అభివృద్ధి పనులపై చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.





# ఫేక్ అకౌంట్స్ తో తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్...

**సోషల్ మీడియాను దుర్వినియోగపరిస్తే చర్యలు తప్పవు**

**సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**




**పెద్దపల్లి జిల్లా, క్రైమ్ మిర్రర్ న్యూస్, జూలై 23:** గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 29-6-25 రోజున ఒక వ్యక్తి “రామగుండం జనహిత, పాలకుర్తి మండలం, నిజం నిప్పులాంటిది “ అను మూడు ఫేస్బుక్ అకౌంట్లను క్రియేట్ చేసి దానిలో మహంకాళి స్వామి మాజీ కార్పొరేటర్ ను కించపరిచే విధంగా వీడియోలను పెట్టినాడని తన దరఖాస్తు మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అట్టి పోస్టులకు సంబంధించి విచారణ చేసి టెక్నాలజీ సహాయంతో ఆ సోషల్ మీడియా గ్రూపులను క్రియేట్ చేసిన వ్యక్తిని పట్టుకోవడం జరిగింది అట్టి సోషల్ మీడియా గ్రూప్ క్రియేట్ చేసిన అతని యొక్క ఫోను సీజ్ చేయడం జరిగింది అతనిని అరెస్టు చేసి కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరిగింది. సోషల్ మీడియా గ్రూపులో పోస్టు పెట్టిన నిందితుని పేరు జరుపుల శ్రీనివాస్ %ం/శీ% నరసింహ, 36 సంవత్సరాలు, వృత్తి: కూలి పని నివాసము : ఎస్టి కాలనీ, రామగుండం. ఇతడు గతంలో ఆఫ్ టిప్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్వర్క్ ప్రైవేటు కంపెనీలు జాబ్ చేసేవాడు తర్వాత కొద్ది రోజులు పొలిటికల్ పార్టీలో యాక్టివ్ గా పని చేసినాడు అతని ఆరోగ్యం సరిగా లేనందున 2023 నుంచి పొలిటికల్ గా స్తబ్దతగా ఉంటూ ఇంట్లోనే సోషల్ మీడియా గ్రూపులను ఆపరేట్ చేసుకుంటూ అప్పుడప్పుడు కూలి పని చేస్తూ జీవిస్తున్నాడు. తన వ్యక్తిగత కారణాలవల్ల అనవసరమైన పోస్టులు పెడుతూ రెండు పొలిటికల్ పార్టీల మధ్య గొడవ సృష్టించి, వ్యక్తిగతన దూషణలకు ఘర్షణలకు వాగ్వాదాలకు దారితీస్తూ, ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నందున అతనిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. పోలీస్ శాఖ తరఫున ప్రజలందరికీ విజ్ఞప్తి.. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ విద్వేషపూరిత ప్రసంగాలు ఏదైనా ఒక వర్గం వారిని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలతో పోస్టులు పెట్టటం, ఒక వ్యక్తి వర్గం రాజకీయ పార్టీ గురించి అసభ్య పదజాలం ఫోటోలు పెట్టిన, ఎవరైనా పొలిటికల్ పార్టీ వాళ్ల కులాలకు సంబంధించి, మతాలకు సంబంధించి ఏదైనా అసభ్యకరమైన ఫోటోలు వీడియోలు మార్ఫింగ్ చేసి పెట్టిన, కించపరిచే విధంగా మాట్లాడిన, మెసేజ్లు ఫార్వర్డ్ చేసిన పెట్టిన చట్ట ప్రకారం వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో మరింత కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేస్తూ ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడద్దని సోషల్ మీడియా గ్రూపులను మంచికి మాత్రమే సమాచారం చేరవేయడం కోసం మాత్రమే ఉపయోగించాలి తప్ప ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా సోషల్ మీడియా గ్రూపులను ఉపయోగించరాదని, అదేవిధంగా అసత్య సమాచారాన్ని పోస్ట్ చేసిన వ్యక్తితో పాటు ఫార్వర్డ్ చేసే వ్యక్తులపై కూడా చట్టబరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఇట్టి విషయం ను ప్రజలు గమనించగలరు అని విజ్ఞప్తి చేస్తున్నాం.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జులై 22 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ గారు వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ గారు తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** రాబోయే 2 రోజుల్లో వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సమన్వయంతో అధికారులు పనిచేయాలని తాసిల్దారు శ్రీనివాస రావు కోరారు.మంగళవారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలల్లో చెరువులు కుంటలు ఎంతవరకు నిండినవి లేదా అనేది నిరంతరం పరిశీలించాలని, వీధులు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసి దోమల వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం రేషన్ కార్డుల పంపిణీ పై చర్చించారు. ఈనాటి కార్యక్రమం ఎంపీడీవో సునీత,ఎంపీఓ శశికళ, మండల వ్యవసాయ అధికారి మురళి బాబు, ఇరిగేషన్ పంచాయతీరాజ్ హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.

## తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించిన కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని 11వ డివిజన్‌లోని దర్గాఖలీజ్‌ఖాన్‌లో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, జి.వెంకటరెడ్డి, కిష్టయ్య, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.




